# నీలగిరి ఎక్స్ ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 350 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 7-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు


–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.


స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా

# దూసుకెళ్లాలా

- బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ప్రజలకు వివరించాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాల్సిందే
- స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించండి
- సీఎల్పి భేటీలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పుకోండి



హైదరాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు.

-మిగతా 2 లో






## వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీ కాదు

- ఏళ్లుగా అక్రమ వసలదారులను పంపిచేస్తున్న అమెరికా
- ఇది మన దేశానికే కాదు..అన్ని దేశాలకు వర్తిస్తుంది
- రాజ్యసభలో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రకటన
- వలసదారులకు బేడీలు వేశారని విపక్ష ఎంపిల ఆందోళన

న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్ ప్రెస్)

అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో

-మిగతా 2 లో



## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

- విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం
- కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత
- ఎన్హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి

న్యూఢిల్లీ,

యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను

-మిగతా 2 లో



## అంబేడ్కర్ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

### ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది

-అంబేద్కర్ను ఓడించేందుకు అనేక కుట్రలుచేసింది

-రాజ్యసభలో మరోమారు కాంగ్రెస్ను దునుమాడిని మోడీ

న్యూఢిల్లీ,

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల కాంగ్రెస్కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు.

-మిగతా 2 లో



## యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

-ఆర్ఎస్ఎస్ భావజాల జొప్పించే ప్రయత్నం

-డిఎంకె ఆందోళనలో రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,

యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో

-మిగతా 2 లో

## కులగణన పై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

- పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం
- పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం
- ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



హైదరాబాద్, (నీలగిరి ఎక్స్ ప్రెస్)

కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నాం.

-మిగతా 2 లో



## 12 నుంచి మినీ మేడారం జాతర

- 4 రోజులపాటు జాతర సంబురాలు
- పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు

హైదరాబాద్,

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న

-మిగతా 2 లో

## తెలంగాణకు గుడ్న్యూస్ చెప్పిన కేంద్రం

### రూ. 176.5 కోట్ల విడుదలకు ఆమోదం

హైదరాబాద్, (నీలగిరి ఎక్స్ ప్రెస్)

జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం "కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద నిర్దేశించిన మైలురాయిని సాధించినందుకు రాష్ట్రాలు ప్రోత్సాహక మొత్తాన్ని పొందేందుకు అర్హులు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం అందించింది. తెలంగాణ ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ.51.5 కోట్లు , మైల్ స్టోన్ 2లో రూ.125 కోట్లకు

-మిగతా 2 లో



# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలా

(మొదటి తరువాయి)

కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అలాగే సమస్యలపై ఎమ్మెల్యేలు నేరుగా తనను కలుసుకోవచ్చని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం, నిధుల కేటాయింపు కోసం తక్షణమే సంబంధిత మంత్రులను కలవాలని సూచించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్టు సమాచారం. ఇదలావుంటే ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం.. టెక్నికల్ గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీ కాదు

(మొదటి తరువాయి)

2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత' అని జైశంకర్ వివరించారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్లు వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే ప్రక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా.. నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. సైనిక ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకూ ఇది వర్తిస్తుంది. ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే, మహిళలు, చిన్నారులను నిర్బంధించలేదని ఐసీఈ అధికారులు మాకు సమాచారం ఇచ్చారని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో వారికి అవసరమైన ఆహారం, అత్యవసర వైద్య సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు. భారతీయులను అమెరికా వెనక్కి పంపించిన విధానాన్ని లేవనెత్తిన విపక్షాలు పార్లమెంటులో నిరసనలు చేపట్టాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. అమెరికా ప్రభుత్వ యంత్రాంగంతో తీసుకుంటున్న దౌత్యచర్యల గురించి వివరించాలని కోరాయి. దీనిపై లోక్‌సభ స్పీకర్ స్పందిస్తూ.. ఈ అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించినదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. ఇలా ఉభయసభలకు అంతరాయం కలుగుతోన్న క్రమంలోనే రాజ్యసభలో కేంద్ర మంత్రి దీనిపై ప్రకటన చేశారు.

దీనికి ముందు జైశంకర్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మరోవైపు, వలసదారుల భద్రత కోసం కేంద్రం కొత్త చట్టం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులు బుధవారం అమృత్‌సర్‌లో దిగారు. వారిని అమానవీయ పరిస్థితుల్లో తరలించారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధానితో విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇక ప్రతిపక్ష ఎంపీల నిరసనలతో ఉభయ సభల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దిగువసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ అంశంపై మంత్రి పార్లమెంట్‌లో ప్రకటన చేయనున్నారు. అలాగే విదేశాల్లో ఉన్న భారత విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. ప్రస్తుతం వలసదారులు వెనక్కి రావడంతో కేంద్రం వారి భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకువచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో ఉపాధి కోసం సురక్షితమైన, క్రమబద్ధమైన వలసలను ప్రోత్సహించేలా ఈ కొత్త చట్టంలో విధివిధానాలు ఉండనున్నట్లు సమాచారం. 'గతంలోనూ భారత వలసదారులను స్వదేశానికి తరలించారు. కానీ ఈవిధంగా మాత్రం జరగలేదని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ అన్నారు. మన పౌరుల చేతికి బేడీలు వేయడం అవమానకరం' అని థరూర్ విమర్శలు చేశారు. భారత వలసదారులచేతులకు సంకెళ్లు.. కాళ్లకు గొలుసులు వేసి స్వదేశానికి పంపించినట్లు కొన్ని దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో ఇదికాస్తా రాజకీయ వివాదానికి దారితీసింది. ఈనేపథ్యంలో కేంద్రం దీనిపై స్పందించింది. ఆ ఫొటోల్లో ఉన్నది భారతీయులు కారని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ డిపార్ట్‌మెంట్ ఆ ఫొటోలపై నిజ నిర్ధరణ ప్రక్రియ చేపట్టింది. అందులో అవి 'ఫేక్' అని తేలినట్లు పీఐబీ వెల్లడించింది.

# విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

(మొదటి తరువాయి)

గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం. మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు.' కటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు.

# తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం

(మొదటి తరువాయి)

అర్హత పొందింది. అంతే కాకుండా.. మోటార్ వెహికల్ ట్యాక్స్ కన్సెషన్ పథకం కింద తెలంగాణ రూ.50 కోట్లు అర్హత సాధించింది. మైల్ స్టోన్ -2 కింద రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడిన రవాణా వాహనాలను తొలగించేందుకు స్క్రాపింగ్ ప్రణాళికను పంపించింది. ఈ స్క్రాపింగ్ పథకంతో మరో రూ.75 కోట్లు అర్హత సాధించింది. రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రాధాన్యతగా తీసుకుని పని చేయడం ద్వారా తెలంగాణ రూ.31.5 కోట్లు అర్హత పొందింది. ప్రాధాన్యత లేని జిల్లాలకు రూ.20 కోట్లు పొందేందుకు అర్హత పొందింది. ఈ మైలురాయి కింద మొత్తం అర్హత కలిగిన ప్రోత్సాహకం రూ.51.5 కోట్లు. ఈ ఆర్థిక సాయం రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి ఉపయోగపడనుంది. ఇంతలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి అనుసంధానించే లింక్ రోడ్డు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానితో అనుసంధానించే రోడ్లు, ప్రస్తుత రహదారి మౌలిక సదుపాయాల అప్ గ్రేడ్ అనే మూడు విభాగాలుగా వర్గీకరించబడిన పనులను చేపట్టడంలో నియమాలను పాటించాలని మంత్రి అధికారులను కోరారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లను గుర్తించాలని ఆదేశించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టిన రోడ్ల పురోగతిని సమీక్షించడానికి సీనియర్ ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశమైన మంత్రి.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

(మొదటి తరువాయి)

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్‌ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు.. కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్‌తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చన్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే? వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు? అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడింది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు.

# యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

(మొదటి తరువాయి)

ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్శిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమన్నారు. వర్శిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతి కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు-2025 పేరిట యూజీసీ ఇటీవల ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పదమవుతున్నాయి. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల అధిపతులైన ఉపకులపతుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి.

# కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు. 'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. .స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని... రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు. వాస్తవాలు తెలియక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ బీసీ సంఘాలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. చాలా అంశాలపై సీఎల్పీ సమావేశం జరిగిందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సూర్యాపేటలో కులగణన జరిగిన తీరుపై బహిరంగ సభ నిర్వహించ నున్నామని.. ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించటానికి ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామని అన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటిఆర్ ఢిల్లీ వెళ్లారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# 12 నుంచి మినీమేడారం జాతర

(మొదటి తరువాయి)

సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు.

# తెలుగు పంచాంగం 7 /2/2025,శుక్రవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:49
సూర్యాస్తమయం: సాయంత్రం 6:10
తిథి:
శుక్ల పక్ష దశమి:
ప్రారంభం: ఫిబ్రవరి 6 రాత్రి 10:53
ముగింపు: ఫిబ్రవరి 7 రాత్రి 9:26
శుక్ల పక్ష ఏకాదశి:
ప్రారంభం: ఫిబ్రవరి 7 రాత్రి 9:26
ముగింపు: ఫిబ్రవరి 8 రాత్రి 8:16
నక్షత్రం:
రోహిణి:
ప్రారంభం: ఫిబ్రవరి 6 సాయంత్రం 7:29
ముగింపు: ఫిబ్రవరి 7 సాయంత్రం 6:40
మృగశిర:
ప్రారంభం: ఫిబ్రవరి 7 సాయంత్రం 6:40
ముగింపు: ఫిబ్రవరి 8 సాయంత్రం 6:07
శుభ సమయాలు:
అమృతకాలం:
మధ్యాహ్నం 3:34 నుండి సాయంత్రం 5:07 వరకు
అభిజిత్ ముహూర్తం:
మధ్యాహ్నం 12:07 నుండి 12:52 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం:
ఉదయం 11:05 నుండి మధ్యాహ్నం 12:30 వరకు
యమగండం:
మధ్యాహ్నం 3:20 నుండి సాయంత్రం 4:45 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 9:06 నుండి 9:51 వరకు
మధ్యాహ్నం 12:52 నుండి 1:38 వరకు
వర్జ్యం:
మధ్యాహ్నం 12:08 నుండి 1:42 వరకు
పండితుల సూచన: శుక్రవారం రోజున మహాలక్ష్మీ దేవి పూజ శ్రేష్ఠ ఫలితాలను ఇస్తుంది. కుంకుమార్చన, శ్రీ సుక్త పఠనం మరియు ఆర్థిక సమస్యల నుండి విముక్తి కోసం దానం చేయడం శుభప్రదం.

# కడ్తాల్ గ్రామం సిరిసంపదలతో కళకళలాడాలని కల్పన



**కడ్తాల్, ఫిబ్రవరి 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా కుంభమేళా ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం లో అమృత స్నానాలు చేసిన అనంతరం, అక్కడి పవిత్ర గంగా జలాన్ని కడ్తాల్ గ్రామానికి తీసుకురావడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరత్ నాయక్, కడ్తాల మాజీ వైస్ ఎంపీపీ భీమనపల్లి ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ ల ఆధ్వర్యంలో ఈ పవిత్ర గంగా జలాన్ని కడ్తాల్ గ్రామానికి తీసుకొచ్చారు. వేద పండితుల సలహా మేరకు గురువారం నాడు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అందరూ డప్పుల వాయిద్యాలతో గంగా జలాన్ని కడ్తాల్ పట్టణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, కడ్తాల్ పట్టణంలో ఉన్న ఆర్ డబ్ల్యూ ఎస్ మరియు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులలో ఈ పవిత్ర గంగాజలాన్ని కలిపారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ గంగాజలం ప్రతి ఇంటికి చేరాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో కడ్తాల్ గ్రామం మరింత అభివృద్ధి చెంది, గ్రామస్తులంతా ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రతి ఇంట సిరిసంపదలతో పిల్లాపాపలతో ఆరోగ్యంగా జీవించాలని ఆ భగవంతుడు ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ భీమనపల్లి ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలాది ఆంజనేయులు, గ్రామస్తులు రాఘవేందర్, మంగళ పల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట

**– టీపీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్**



**కడ్తాల్, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: మైసిగండి పాత ఉమ్మడి గ్రామపంచాయతి 9 తండాల పరిధిలోని మైసిగండి ఎంపీటీసీ పరిధి క్రికెట్ టోర్నమెంట్ మైసిగండి గడ్డమీది తండా వద్ద నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్‌ను గడ్డమీది తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ పాండు నాయక్ మరియు కానుగబాయ్ తండా నేనావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ విచ్చేసి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్, రాష్ట్ర గిరిజన నాయకుడు లక్పతి నాయక్ తో కలిసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకొని, స్నేహపూర్వక పోటీతో మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో క్రికెట్ ఆటకు ప్రాముఖ్యత ఉంటుందని, శరీరక వ్యాయామం మరియు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో, విద్య మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్ అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహకారం అందిస్తామని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందోజీ, జవహర్ లాల్ నాయక్, హీరాసింగ్ నాయక్, రాజు నాయక్, తుల్సి రాం నాయక్, బంచి నాయక్, రమణ నాయక్, పంత్య నాయక్, రవి నాయక్, బాల్ రాం నాయక్, యాదగిరి నాయక్, సురేష్, మల్లేష్ నాయక్, రాంజీ, సుధీర్, రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్‌లో ప్రధాని మోదీకి పాలాభిషేకం



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞత తెలుపుతూ, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుసి రెడ్డి సుధాకర రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్‌లో 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపు ఇవ్వడం, అటల్ టింకర్ లాబరేటరీల సంఖ్యను 10,000 నుండి 50,000 వరకు పెంచడం వంటి పథకాలు ప్రవేశపెట్టినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, మెడికల్ కాలేజీల సంఖ్యను పెంచడం ద్వారా 10,000 మెడికల్ సీట్లు పెరగడం, క్యాన్సర్ డే కేర్ సెంటర్లను 738 జిల్లాలలో ఏర్పాటు చేయడం, కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులకు పెట్టుబడి సాయం పెంచడం వంటి పథకాలు ప్రవేశపెట్టినందుకు అభినందనలు తెలిపారు. ఇకపై, ఎస్సీ, ఎస్టీ యువ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేకంగా 2 కోట్ల రూపాయల చొప్పున నిధులు ఇవ్వడం జరుగుతుందని, అలాగే చిరు వ్యాపారులకు క్రెడిట్ కార్డు సదుపాయం కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసి రెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ రాజ వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోల్దాస్ రాము, రాష్ట్ర ఓబీసీ నాయకులు మల్లెకేడి లక్ష్మణ్, నాగర్ కర్నూల్ టౌన్ ప్రధాన కార్యదర్శి చెవ్వ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సహస్రను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్



**వనపర్తి, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణం 21వ వార్డు నందిమల్ల గడ్డ కు చెందిన నందిమల్ల తిరుపతయ్య కూతురు సహస్ర ప్రథానం కార్యక్రమ వేడుక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి21 వ వార్డు కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ హాజరై సహస్రను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు అయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వార్డ్ మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ గంధం నీలమ్మ గంధం కళ్యాణి పాల్గొని పెళ్లికూతురు సహస్ర ను అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది

# బి ఆర్ ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం




**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంచాల మండల కేంద్రం లోని దండేటికర్ కన్వెన్షన్ హాల్ లో మంచాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తో కలిసి పాల్గొన్న.. భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం తీసుకురావాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో గులాబీ జెండా ఎగారవేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ పూర్వ చైర్మన్ సత్తూ వెంకటరమణ రెడ్డి , మంచాల మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బద్రీనాథ్ గుప్తా, బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు , తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

# మహబూబ్ నగర్ లో విద్యార్థుల వరుస ఆత్మహత్యల పై ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతి



**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహబూబ్ నగర్ జిల్లాలో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్న విషయం తీవ్ర కలవరపాటుగా మారింది. ఈ విషాదకర సంఘటనలపై పాలమూరు ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల ఆత్మహత్యలు చాలా బాధాకరమని, ఈ ఘటనలు నన్ను తీవ్రంగా కలవరపరుస్తున్నాయని అన్నారు. వెంటనే ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. డీకే అరుణ అన్నారు, విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం ఎదురవకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, వారి కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు ఆగేందుకు మరియు విద్యార్థుల మానసిక ఆరోగ్యం మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా, మహబూబ్ నగర్ జిల్లా అధికారులు మరియు పోలీస్ విభాగం తక్షణమే విచారణకు ఆదేశాలు అందించి, విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## చిరకాలం నిన్నుమరవం

**–వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు రాజశేఖర్**



**వనపర్తి, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డిని చిరకాలం మర్చిపోమని వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్ అన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లు ను అసెంబ్లీలో ఆమోదించినందుకు గాను తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం తో కలిసి తెలియజేసినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా వారితో పాటు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు ఉన్నారు.

## క్రీడాకారుణ్ణికి ఆర్థిక సహకారం అభినందనలు తెలిపిన మాజీ మంత్రి



**గోపాల్ పేట్, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన ప్రభాకర్ నేపాల్ టి20 దివ్యాంగుల క్రికెట్ పోటీలకు ఏంపికైనాడు.ఈ సందర్భంగా ప్రభాకర్ కు ప్రేమ్ నాథ్ రెడ్డి ఆర్థిక సహకారం నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా కె.బి.ప్రభాకర్ కు అందజేసి అభినందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.కార్యక్రమములో వాకిటి శ్రీధర్ నందిమల్ల. అశోక్,చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

## బాల నగర్ గురుకుల పాఠశాలలో బాలిక మృతి

**–బాలిక మృత దేహాన్ని పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**
**–బాలిక ఆత్మహత్య చేసుకునే వరకు ఏం చేస్తున్నారంటూ హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి..**
**– బాలిక మృతి చాలా బాధాకరమన్న గోలి శ్రీనివాస్ రెడ్డి..**



**బాలనగర్, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: మహబూబ్నగర్ జిల్లా బాలనగర్ మండల్ గురుకుల పాఠశాలలో చదువుతున్న వెల్దండ మండలం చుక్కనపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని ఆరాధ్య మృతి చెందడం చాలా బాధాకరమైన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. బాలిక మృతి చాలా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా బాల్నగర్ లో మృతి చెందిన విద్యార్థిని మృతదేహాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం హాస్టల్ వద్దకు వెళ్లి ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించారు. హాస్టల్ సిబ్బందితో మాట్లాడారు.. విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకునే వరకు సిబ్బంది ఏం పని చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. విద్యార్థినులను కన్నబిడ్డలాగా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.. బాలిక ఆరాధ్య మృతి పై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డీఎస్పీ వెంకటేశ్వర్ల కు గోలి శ్రీనివాసరెడ్డి సూచించారు. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వీరితో పాటు మహబూబ్ నగర్ డీఈవో ప్రవీణ్ కుమార్, డీఎస్ ప్రసాద్, బాలానగర్ రూరల్ సీఐ, ఎస్సై, యువసత్తా లక్ష్మన్, పెంటనోళ్ల నర్సింహా సుధీర్ కాట, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.


## స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీకీ సిద్ధం

**–జిల్లా బిజెపి అధ్యక్షులు నారాయణ**



**వనపర్తి, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రాబోయే స్థానిక ఎన్నికలపై చర్చించడానికి ఈరోజు జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉందని జిల్లావ్యాప్తంగా సర్పంచి ఎంపీటీసీ, జడ్పీటిసి మున్సిపల్ ఎన్నికలకు బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో పోటీ చేయడానికి అభ్యర్థులను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.
అందులో భాగంగా జిల్లా స్థాయి, అసెంబ్లీ స్థాయిలో ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీలు మండల ఇంచార్జులను నియమించి మొదటగా పోలింగ్ బూత్ స్థాయిలో సమావేశాలు,శక్తి కేంద్రం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి పోటీచేసే ఆశావావుల అభ్యర్థనలను తీసుకోవాలని పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసానివ్వాలని నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రతి పోలింగ్ బూత్ కేంద్రం నుంచి పదిమంది సభ్యులతోపాటు మండల,జిల్లా కమిటీలు, మోర్చాల కమిటీలు సెల్ కన్వీనర్ పూర్తిస్థాయిలో పాల్గొనేలా జిల్లాస్థాయిలో స్థానిక ఎన్నికలపై సమరభేరి సభను నిర్వహిస్తామని ఆ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గార్లచే స్థానిక ఎన్నికలకు సమరశంఖం పూరించనున్నామని తెలియజేశారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా రెండవ పర్యాయం నియమితులైననారాయణ ను ముఖ్య నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది.
కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర సమన్వయకర్త చిత్తారి ప్రభాకర్ మహిళా మోర్చా రాష్ట్ర సహా కోశాధికారి జ్యోతి రమణ జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి ఏ.సీతారాములు జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ పథకం లో వికలాంగులకు రిజర్వేషన్ ఇవ్వాలి




**ఆమనగల్లు, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహ పథకంలో వికలాంగులకు 5% రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఈ క్రమంలో, ఆమనగల్లులో కూడా వికలాంగులకు ఈ అవకాశం కల్పించాలనే విధంగా బంజారా దివ్యంగ్ ఐక్య సమితి తరపున ఎంపీడీఓ కుసుమ మాధూరి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిడిఐఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాత్లావత్ రమేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ వాడిత్యావత్ శ్రీను నాయక్, విజయ్ రాథోడ్, బిక్కు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు నగల చోరీకి పాల్పడుతున్న యువకుడి అరెస్ట్



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బంగారు ఆభరణాలను దొంగిలిస్తున్న ఓ యువకుడిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. అతని వద్ద నుంచి 15 తులాల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లాకు చెందిన ఉప్పులేటి శశి కుమార్(21) రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ సూర్యోదయ నగర్ కాలనీలో నివసిస్తున్నాడు. కాగా ఈజీ మనీ కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. అందులో భాగంగా ఈనెల 3 వ తేదీన ఎల్బీనగర్ చంద్రపురి కాలనీకి చెందిన బుర్రి రుక్మినమ్మ (87) ఇంట్లో ఉండగా శశి కుమార్ ఇంట్లోకి వెళ్లి ఆమె వద్ద ఉన్న చైన్ ను లాగేసుకున్నాడు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో శశి కుమార్ ను తీసుకొని రిమాండ్కు తరలించారు.

## తెలంగాణకు ద్రోహం బడా బాబులకు భోజ్యం

**– కేంద్ర బడ్జెట్ పై సిఐటియు మహాధర్నా**



**ఆమనగల్, ఫిబ్రవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాలు ఈనెల 10న ఇంద్రపార్క్‌లో మహాధర్నా చేపట్టనున్నాయి. ఈ సందర్భంగా, ఆమనగల్ సిఐటియు ఏరియా కన్వీనర్ జై పెంటయ్య మాట్లాడుతూ, బడ్జెట్‌లో కార్మికుల కనీస వేతనాలు పెంపుదల లేదా ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల పెరుగుదల ప్రతిపాదనలు లేవని మండిపడ్డారు. జై పెంటయ్య మాట్లాడుతూ, కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలుగా మార్చాలని కార్పొరేట్ సంస్థలు పదేపదే కోరుతున్నారని అన్నారు. అలాగే, క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించే ఆశల ప్రసక్తే లేకపోవడం, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేటాయింపులు లేకపోవడం, స్కీమ్ వర్కర్లకు క్రమ బ్రతికరణ గుర్తింపు లేకపోవడం గురించి విమర్శలు చేశారు. అతని అభిప్రాయంలో, 40 కోట్లకు సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలు బడ్జెట్‌లో లేవని పేర్కొన్నారు. ఈ పరిస్థితులలో, కార్మికులు మరియు ప్రజలు మహాధర్నా ద్వారా తమ నిరసనను వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.

## ధనికులు,పేదలు రెండే కులాలుగా వర్గీకరణ చేయాలి

**కాంటెస్టెడ్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి**



**వనపర్తి, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
భారతదేశంలో ధనికులు, పేదలుగా మాత్రమే వర్గీకరణ చేయాలని కాంటెస్టెడ్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రిజర్వేషన్లు తెరపైకి తెస్తున్నారని, అంబేద్కర్ ఆశయాలు నెరవేరకపోవడానికి ఇవే కారణాలన్నారు. సమాజ నిర్మాణం సమానంగా జరగాలంటే, ధనికులు మరియు పేదలు అనే రెండు కులాలుగా వర్గీకరణ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్లు ఒక తరానికి మాత్రమే అమలు చేయాలని, రిజర్వేషన్ల ద్వారా పదవులు పొందినవారు తమ కమ్యూనిటీ పేదలను ఆదుకుంటారా అని ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితిలోనైనా, కమ్యూనిటీలోని పెద్దలు (ధనికులు) కమ్యూనిటీలోని పేదలను తొక్కడం తగదని అన్నారు. రిజర్వేషన్లు పేదల కోసం ఉపయోగపడాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# నందిగామ మండలంలోని చేగూర్ లో హజరత్ సయ్యద్ నిజాం షాహిద్-ఉర్సు -ఎ-షరీఫ్ కార్యక్రమాలు

-ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

-ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంట ఉర్సు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, మరియు, బిఆర్ఎస్ నాయకులు



**నందిగామ, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్** : ఉర్సు అనేది సూఫీ సంతుడి లేదా ఔలియా వర్ధంతి సందర్భంగా జరుపుకునే ఉత్సవం. ప్రధానంగా దర్గాహ్ లలో జరుపుకుంటారు. ఈ సాంప్రదాయం ప్రధానంగా దక్షిణాసియా ముస్లింలలో కానవస్తుంది. ఈ ఔలియాల 'విసాల్' (అల్లాహ్ తో చేరడం) ఉర్స్ అని భావిస్తారు. ఈ ఉర్స్ కార్యక్రమాలలో ప్రధాన ఆకర్షణ ఖవ్వాలీ కార్యక్రమం. దీనినే సమా క్వాని అనీ వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ఆయా దర్గాహ్ ల సజ్జాద-నషీన్ లు వ్యవహరిస్తారు. సోదర భావం కలిగిన ముస్లింలందరూ ఐక్యతగా ఉండి, సంస్కృతి సాంప్రదాయాలతో, అందరి క్షేమం కోరుకుని, కులమతాలకతీతంగా అందరిని సాదరంగా ఆహ్వానించి ఆ భగవంతుని కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకునే ఏకైక ఉత్సవం దర్గాల వద్ద నిర్వహించే ఉర్సు కార్యక్రమం అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. నందిగామ మండలం చేగూరు లోని హాజరత్ నిజాం షాహిద్ - ఉర్సు -ఎ - షరీఫ్ దర్గాలో ఉర్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఉర్సు కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు కేశంపేట మండలం మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఉర్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి నవీన్ రెడ్డి ముస్లిం మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల ద్వారా తను స్వయంగా, తనతో పాటు పాల్గొన్న మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ మరియు బిఆర్ఎస్ నాయకులు ఆశీర్వాదాలు అందుకుని, మత పెద్దల ప్రార్థనల ఫలితంగా ఆ దేవుని దయ కృప కరుణ కటాక్ష వీక్షణాల వల్ల రాష్ట్ర ప్రజలందరితో పాటు, ఉమ్మడి పాలమూరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, ఆర్థిక అభివృద్ధిలో ముందంజ వేసి నియోజకవర్గ ప్రజలందరి కుటుంబాలు ఏ రకమైన ఆర్థిక లోటుకు గురికాకుండా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి రవిందర్ యాదవ్, మాజీ జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, నందిగామ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ అశోక్, పిఎసిఎస్ చైర్మన్ అశోక్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ విఠల్, చేగురు ఉపసర్పంచ్ సురేష్, నర్సప్పగూడ ఉప సర్పంచ్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్, జంగిలి కుమార్, మంకాల యాదయ్య,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# మాడ్గులలో అనుమానాస్పద మృతి కేసు నమోదు



**మాడ్గుల, ఫిబ్రవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మాడ్గుల మండల కేంద్రానికి చెందిన పల్లె వెంకటయ్య (45) బుధవారం మృతి చెందాడు. ఆయన మృతి పై రెండో భార్య పల్లె సుజాత అనుమానం వ్యక్తం చేస్తూ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసినట్లు సీఐ వేణుగోపాల్ రావు తెలిపారు. వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన పల్లె వెంకటయ్య హైదరాబాద్ బడంగ్ పేటలో నివసిస్తూ జీవనం సాగిస్తూ ఉన్నాడు. మృతుడికి ఇద్దరు భార్యలు కాగా, మొదటి భార్య శైలజతో విడిపోయి, రెండో భార్య సుజాతతో కలిసి జీవించాడు. గత మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన స్వగ్రామంలోనే ఉంటూ మృతి చెందాడు. మృతుని రెండో భార్య సుజాత ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వేణుగోపాల్ రావు తెలిపారు.

# యువత మేలుకో ఆన్లైన్ గేమ్ మానుకో

– ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు



**యాచారం,ఫిబ్రవరి 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

హైదరాబాద్ గ్రీన్ ఫార్మసి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో తాటిపర్తి లో ఆన్లైన్ గేమ్స్ చేటు వేసినాల వల్ల కలిగే పర్యావసానాలు పోలీసులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీపట్నం ఎసిపి కేపీవి రాజు మాట్లాడుతూ... ఆన్లైన్ గేమ్స్ గురించి డ్రగ్స్ గురించి చెడు వేసనాల గురించి పేకాట ఇతర వ్యసనాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఆన్లైన్ గేమ్స్ వల్ల యువత సూసైడ్ చేసుకుంటున్నారని అలాంటి గేములకు ఎవరు అలవాటు పడవద్దు అని అదేవిధంగా డ్రగ్స్ మరియు ఇతర మత్తు పానీయాలకు అలవాటు పడిందని సూచనలు ఇవ్వడం జరిగింది గ్రామంలోని వ్యక్తులతో మాట్లాడి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏ సమస్యలు వచ్చినా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని తెలిపాడు యువతను చెడుదారి పట్టిస్తున్నాయని సైబర్ నేర్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మసీ ఎస్ ఐ తేజంరెడ్డి , పోలీసు సిబ్బంది , గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



**యాచారం,ఫిబ్రవరి 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

యాచారం మండలం కేంద్రంలోని తిరుమలేషిని గుట్ట సమీపంలో ఆర్టీసీ బస్సు బైకు ఎదురు ఎదురుగా ఢీకొని రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ అనే యువకుడు హైదరాబాద్ నుండి తన స్వగ్రామానికి వెళ్తున్నాడు . యాచారం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు ఢీకొని తీవ్ర గాయాలు పాలవడంతో 108 లో ఆసుపత్రికి తరలించారు. యాచారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**యాచారం,ఫిబ్రవరి 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

యాచారం మండలం తక్కెళ్ళపల్లిలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు సమక్షంలో పాలభిషేకం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులు , రైతు భరోసా పథకాల అమలు కోసం మండలంలోని తక్కలపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంలో ఎంపిక చేసినందుకు కృతజ్ఞతగా వారు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు పేర్కొన్నారు.

# ఆమనగల్లు మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారి పర్యటన



**ఆమనగల్లు, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్‌ప్రెస్** : ఆమనగల్లు మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారి బి. శ్రీనివాస్ మరియు మున్సిపల్ కమిషనర్ శంకర్ కలిసి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులను సందర్శించారు.

ఈ సందర్శనలో సంబంధిత అధికారులతో కలిసి పలు చర్చలు జరిపి, తక్షణమే చేపట్టాల్సిన చర్యలను సూచించారు. వార్డ్ సమస్యలను పరిశీలించి, ప్రాధాన్యత ప్రాతిపదికన వాటి పరిష్కారానికి సూచనలు చేశారు. స్థానిక ప్రజలతో సమావేశమై, వారి సమస్యలను విన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, అవసరాలను అర్థం చేసుకోవడానికి ఈ పర్యటన జరిగింది. మున్సిపల్ కమిషనర్ శంకర్ మాట్లాడుతూ, ఈ సందర్శనల ద్వారా ప్రజల అవసరాలు మరియు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం సాధ్యమవుతుందన్నారు.

# నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన



**కల్వకుర్తి, ఫిబ్రవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ – సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పలు కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామంలో మధ్యాహ్నం 12 గంటలకు హజ్రత్ ఖాజాబందె నవాబ్ ఉర్సు శరీఫ్ జాతరకు హాజరవుతారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి కల్వకుర్తి ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు అని కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

# అభివృద్ధికి బాటలు వేసింది మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన ఏదుల,కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వనపర్తి, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ఏదుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా నాయకత్వములోశేషిరెడ్డి,ప్రవీణ్ కుమార్ రెడ్డి,భారత్ కుమార్ రెడ్డి,నరేందర్రెడ్డి,సురేష్,రాజు,బుచ్చిరెడ్డి,భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల మండల కేంద్రం చేయడంలో, ఏదుల రిజర్వాయర్ వంటి పథకాల వల్ల మండలం మొత్తం సస్యశ్యామలం చేశారని అభివృద్ధికి మారు పేరు నిరంజన్ రెడ్డిని అన్నారు. సమాచార లోపం కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయామని అందుకే నిరంజన్ రెడ్డికి అండగా నిలవాలని నిర్ణయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్,సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,రాజు రెడ్డి మాజీ ఎం.పి.టి.సి,రమేష్ మాజీ సర్పంచ్,సునీల్ కుమార్ మాజీ సర్పంచ్,శేషయ్య మాజీ ఉపసర్పంచ్,జాన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జాజాలలో అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్న రైతులు

**వంగూరు, ఫిబ్రవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని జాజాల గ్రామంలో అక్రమ ఇసుక రవాణా వ్యవహారం రైతాంగంలో ఆగ్రహాన్ని రేపుతోంది. గ్రామ శివారులోని దుందుభి నదిలో నుంచి ఇసుక తవ్వకాలకు పాల్పడుతూ, రవాణా చేసేందుకు ఓ హిటాచీ యంత్రాన్ని ఉపయోగిస్తుండటంపై గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాకు వ్యతిరేకంగా రైతులు, కూలీలు, యువకులు సమిష్టిగా ప్రతిఘటిస్తూ నిరసన చేపట్టారు. దుందుభి నది జాజాల గ్రామ వ్యవసాయానికి ప్రాణాధారం. ఈ నదిపైనే పంట పొలాలకు నీరు అందుతుందని, ఇసుక తవ్వకాలు ముమ్మరంగా జరిగితే భూగర్భ జలాలు తగ్గిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది వ్యవసాయాన్ని నాశనం చేసే స్థితికి తెస్తుందని,



తద్వారా గ్రామ రైతులు ఉపాధి కోల్పోయే పరిస్థితి వస్తుందని తెలిపారు. ఇసుక తవ్వకాలు కొనసాగితే భవిష్యత్తులో గ్రామ ప్రజలు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని రైతులు, గ్రామ పెద్దలు, ప్రజా సంఘాలు ఏకమయ్యారు. మాజీ సర్పంచ్ జీలకర సైదులు, మాజీ ఎంపీటీసీ గడ్డం చిన్నయ్య, జిలకర ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం మండల నాయకుడు వి. లక్ష్మయ్య, కెవిపిఎస్ మండల నాయకుడు పి. అశోక్, సిఐటియు మండల నాయకుడు జిలకర పరుశురాముడు, ప్రగతి యువజన సంఘం కోశాధికారి జే. పరశురాములు నిరసనలో పాల్గొన్నారు. గ్రామ యువకులు పరమేష్, పి. శ్రీను, ఆర్. శ్రీను, పి. మచందర్, మహేష్ సహా పలువురు గ్రామ రైతులు ఈ ఉద్యమంలో భాగమయ్యారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. నదిని రక్షించి, గ్రామ వ్యవసాయాన్ని కాపాడే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవడానికి తగిన చర్యలు తీసుకోకపోతే, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి





**-సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం**

**- తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ఏకగ్రీవంగా ఎన్నిక**

**హైదరాబాద్,ఫిబ్రవరి 6 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## చివరి పిచ్చుక



ఓ మనిషి....
మానవ నివాసాలే మా మనుగడ
మాపై దయచూపవూ....

పూర్వం నీ పూర్వికులు
అపురూపంగా చూసుకున్నారు
మాతో స్నేహం చేసి
మాకింత చోటిచ్చారు
మా కోసం పంట తొలి కంకులను
ఇంటి వసారుకు కట్టి కరువు దినాల్లో
కడుపునింపారు.
బోరుబావులేసి బావులను పూర్చావు
బాధపడలేదుజి
గడ్డి కప్పులను తీసి మేడలు కట్టావు
రందిపడలేదు
గుమ్మంలోంచి తుర్రుతుర్రున ఎగిరెగిరి రాకుండా
ఫ్యానులేసి మా రెక్కల్ని విరిసావు
నొచ్చుకోలేదుజి
గుడ్డిదీపం వెలుతురులో
పైన నేను నా గూటిలో
నావారుమంచంలో నీవు గమ్మున
నిద్రపోయేవారం
తెల్లని వెలుగుల దీపాల క్రింద
తెల్లవార్లు టివి సప్పుడులో నాకు
నిద్రలేకుండా చేసావు
నేను సర్దుకోలేకున్నా సప్పుడచేయకపోతిని.

సెల్ ఫోన్ల సౌకర్యం బాగుందని
నీకు తెలియకుండానే రేడియేషన్ను పెంచి
నీ చేతికి స్వర్శ తెలియకనే
నా మెడకు ఉరితాడు పేనితివి
నాకు సంతానం కరవై
కనుమరుగవుతుంటిని

పర్యావరణ సమతుల్యముంటేనే
నీవైనా నేనైనా...
అంతరం పెరిగి, రేపటినాడు నా తరం లేకుండా
నీ భవిష్యత్తరం ఉండదనే జ్ఞానం నీకు లేకపాయే
మేలుకో... మేలుకో...
నీ మేలుకోరే దానను కాపాడుకో....

మీ
నజీర్, కల్వకుర్తి.

# సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలును తెలంగాణ ప్రభుత్వం అర్థరహితంగా మార్చేసిందని సామాజిక కార్యకర్త దండు నరేష్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు సమాచారాన్ని అందించే బాధ్యత ఉన్న సమాచార కమిషనర్లను నియమించకుండా ప్రభుత్వం సమస్యను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమాచార హక్కు చట్టం కింద ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే పనులపై సమాచారం కోరే హక్కు కలిగి ఉన్నారు. అయితే, రాష్ట్రంలో సమాచార కమిషనర్లను ఎన్నో నెలలుగా నియమించకపోవడం వలన ప్రజలకు ఈ హక్కు కేవలం కాగితాల మీద మిగిలిపోయిందని నరేష్ అన్నారు. కమిషనర్లు లేకపోవడంతో, సమాచార దరఖాస్తులు పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం కావాలని అవినీతి అంశాలను బయటపెట్టకుండా ఆరంభ దశలోనే అడ్డుకోవడానికి ఈ విధానాన్ని అవలంబిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వ రంగ విభాగాల్లో పారదర్శకత లేకపోవడమే



దండు నరేష్

కాకుండా, ఏ చిన్న అంశంపైనా ప్రభుత్వం సమాధానం చెప్పే బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. “సమాచార హక్కు చట్టం అనేది ప్రజాస్వామ్యంలో అవినీతిని అరికట్టే ప్రధాన ఆయుధం. కానీ, తెలంగాణ ప్రభుత్వం దీనిని నిర్వీర్యం చేయడం నేరుగా ప్రజా ప్రయోజనాలకు విరుద్ధం. ప్రజలకు హక్కులు కల్పించాల్సిన పాలకులు, సమాచారాన్ని లభ్యం కాకుండా చేయడం తీవ్రంగా పరిగణించాల్సిన అంశం” అని దండు నరేష్ పేర్కొన్నారు. కమిషనర్ల నియామకంపై హైకోర్టు ఇప్పటికే ప్రభుత్వాన్ని తప్పుబట్టిందని, అయినా ప్రభుత్వం దీనిని పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమాచార హక్కు చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని, సమాచార కమిషనర్లను తక్షణమే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా హక్కులను కాలరాస్తున్న అధికార యంత్రాంగాన్ని నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని నరేష్ హితవు పలికారు.

# బి జె ఆర్ నగర్ లో స్కూల్ బిల్డింగ్ భూమి పూజ కార్యక్రమం...

**-పాల్గొన్న 18వ బస్తీలు సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావు,కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు కాటూరి రమేష్ .....**



**ఖైరతాబాద్, ఫిబ్రవరి 6(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఖైరతాబాద్ నియోజకవర్గం షేక్పేట్ డివిజన్ లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బి జె ఆర్ నగర్ లో స్కూల్ బిల్డింగ్ భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 18వ బస్తీలు సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాలతో స్కూల్ బిల్డింగ్ 40 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు కాటూరి రమేష్ , సీనియర్ నాయకుడు ఆకుల రాజు, మరియు బీజేర్ నగర్ బస్తి సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదగిరి, బాలరాజు గౌడ్, గ్యాస్ శీను, దామోదర్, రవి నాయక్, మహిళా నాయకురాలు రాములమ్మ , ధనమ్మ, మల్లేశ్వరి, సరస్వతి, శంకరమ్మ, కోటేశ్వరమ్మ, మంగమ్మ, మారెమ్మ, వరలక్ష్మి , అందాలు, రమా, పద్మా, చంద్రమ్మ , గౌస్, బోదాస్ నాగార్జున, గుంజ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు